విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

చెప్పిన పని చేశాకే ఓట్లు అడుగుతా : మంత్రి గుడివాడ అమర్నాథ్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : చెప్పిన పని చేశాకే మీ దగ్గరికి వచ్చి ఓట్లు అడుగుతాను. పని చేయకపోతే మీరు నాకు ఓటేయకండి..” అని అనకాపల్లి మండలం మూలపేట గ్రామస్తులతో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్న మాటలు ఇవి. ఈ గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఆదివారం జరిగింది. ఇందులో పాల్గొన్న మంత్రి అమర్నాథ్ గడపగడపకు వెళ్లే సమయంలో ఒక వీధిలో తాము చాలాకాలంగా రోడ్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసు కుంటున్నామని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వంలో తాము చాలాసార్లు ప్రజా ప్రతినిధులకు చెప్పామని, అయినా ఇప్పటికీ తాము రోడ్లకు నోచుకోలేక పోతున్నామని వారు వాపోయారు. దీనిపై స్పందించిన మంత్రి అమర్నాథ్ ఈ ప్రాంతానికి తాను రోడ్లు వేయిస్తానని, రోడ్లు వేసిన తరువాతే మీ దగ్గరికి వచ్చి ఓట్లు అడుగుతానని, ఒకవేళ రోడ్లు వేయలేకపోతే తాను మీ దగ్గరికి వచ్చి ఓట్లు అడగనని చెప్పారు. ఆయన మాటలు విన్న గ్రామస్తులు ఆశ్చర్య పోయారు. గ్రామాలలోని సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడం కోసమే తాను చర్యలు తీసుకుంటున్నానని అమర్నాథ్ చెప్పారు. ‘అన్ని సమస్యలను ఒకేసారి పరిష్కరించలేను కదా?’ దశలవారీగా సమస్యలన్నిటిని పరిష్కరిస్తానని అమర్నాథ్ చెప్పారు. ఈ గ్రామంలో 20 లక్షల రూపాయలతో తక్షణం రోడ్ల నిర్మాణ పనులు చేపట్టాలని, మరొక పది లక్షల రూపాయలతో కాలువల నిర్మాణాలు చేపట్టాలని మంత్రి అమర్నాథ్ అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ గ్రామంలోని వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ను సందర్శించారు.

వైభవంగా సత్తెమ్మ తల్లి జాతర

విశాలాంధ్ర - యస్. రాయవరం : మండలంలో గుర్రాజుపేట గ్రామంలో సత్తెమ్మ తల్లి జాతర వైభవంగా జరిగింది. ఆదివారం ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పూజలు చేశారు. ఈసందర్భంగా భారీ అన్నసమాధాన ఏర్పాటు చేయడంతో భక్తులు వచ్చి అన్న ప్రసాదం స్వీకరించారు. అమ్మవారి ని టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, ఆలయ వ్యవస్థాపక సభ్యుడు గుత్తుర్తి పాండురంగ, ఆలయ కమిటీ ఛైర్మన్ మునసా గురువులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ లో జనసేన లేనిదే రాజకీయం లేదు : నాగబాబు

విశాలాంధ్ర - రాంబిల్లి : పొత్తులతో సంభంధం లేకుండా పోటీ చేసిన ప్రతీ స్థానంలో జనసేన అభ్యర్థిని గెలిపించాలనే ముఖ్య ఉద్దేశ్యం ఉన్న నాయకుడే పవన్ కళ్యాణ్ అని యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలం హరిపురం గ్రామంలో పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు అన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం నాడు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో నాగబాబు మాట్లాడుతూ జనసేన పార్టీ ప్రజలలో భారీ ఆదరణ పొందుతుందని, ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వంతో పోరాడుతున్న తమ పార్టీకి ప్రజలు ఓటు వేసి మద్దతు పలకాలని ఆయన అన్నారు. జనసేన అధికారంలోకొస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలను ప్రతీ ఒక్కరికి కల్పించే దిశగా అడుగులు వేస్తామని ప్రతీ కార్యకర్త ప్రజలకు తెలియజేయాలన్నారు. గంజాయి విషయంలో ఎక్కడికి వెళ్లినా ఆంధ్రప్రదేశ్ పేరే వినబడుతుందని విమర్శించారు. నియోజక వర్గంలో మత్స్యకారు సమస్యలను కూడా పరిష్కరించలేని విధంగా ప్రస్తుత ప్రభుత్వం తయారయిందని, కేవలం కొద్దిపాటి మందికే సంక్షేమ పథకాలు ఇచ్చి రాష్ట్ర ప్రజలను ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. జనసేన పార్టీకి సుందరపు విజయ్ కుమార్ లాంటి దృఢమైన నాయకుడు కావాలని పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి సూచిస్తానన్నారు. అలాగే కార్యకర్తలంతా ఎప్పుడు అందుబాటులో ఉండి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని పార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ ఆశయాలు ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన జాతీయ మీడియా కార్యదర్శి అజయ్, గాజువాక ఇంఛార్జ్ కోన తాతారావు, యలమంచిలి నియోజకవర్గ ఇంఛార్జ్ సుందరపు విజయ్ కుమార్, అనకాపల్లి జిల్లా ప్రముఖ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

91-92 పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర - భీమిలి : తాళ్లవలస డిస్నీ బే రిసార్ట్ లో ఆదివారం 91-92 చిట్టివలస జెడ్ పి హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఘనంగా జరిగింది. ఇందులో 150 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి నాయకులు శ్రీనివాస్ వర్మ , అక్రమాని చినబాబు, దొడ్డి హేమ చంద్రశేఖర్, వుల్లేటికుర్తి రవికుమార్, జగ్గుపల్లి సూరిబాబు, గోవాడ సురేష్, శ్రీనివాస్ పాత్రో, మద్దిల సుబ్బారావు,పిట్ట శ్రీనివాస్ లు పాల్గొని పూర్వ విద్యార్థుల సంక్షేమం పై సభ్యులకు వివరించారు. రాబోయే రోజుల్లో 91-92 బ్యాచ్ కొరకు మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని సమావేశంలో తీర్మానించారు.

ఇంచార్జ్ పాలనతోనే నడిపించేలా కనిపిస్తుంది...?

విశాలాంధ్ర - గోపాలపట్నం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామి నిజరూప దర్శనం (చందనోత్సవం) రోజు జరిగిన గందర గోళంపై సంబందిత అధికారులు పై చర్యలు గాలికి వైదిలేసినట్లేనా అంటూ భక్తులు, స్థానికులు గుస గుస లాడుకుం టున్నారు. అంతా మీరే చేశారంటూ ఒకరిపై ఒకరు బాధ్యత మీదంటే మీదని అటు పోలీసులు... ఇటు దేవాదాయ శాఖ అధికారులు ఆరోపణలు చేసుకుంటున్నారు. ముద్రించినవి ఆరువేలె అవే టిక్కెట్లు మరళా , మరళా రావటం వలన వివిఐపి, వివిఐపి, సామాన్య భక్తులు పడరాని అవస్థలు పడ్డారని కొంత మంది సిబ్బంది అసహనం వ్యక్తం చేస్తున్నారు. చందనోత్సవంకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకమైన రోజుగా భావించి ఆ మేరకు ఏర్పాట్లు, సమన్వయ సమావేశాలు చేయమని దేవాదాయ శాఖకు ఆదేశాలు జారి చేయటం జరుగుతుంది. దశాబ్దాలుగా జరుగుతున్న జరుగుతున్న వార్షిక ఉత్సవం కనుక ఎంతమంది భక్తులొస్తారు?, దర్శనానికి ఎంత సమయం పడుతుంది? వివిఐపి, విఐపి, సామాన్య, ఉచిత క్యూలైన్లలో ఉన్న భక్తులను ఎలా దర్శనంకు అనుమతించాలి అన్న అంశాలతో పలు మార్లు సమన్వయ కమిటీల సమావేశాలు జరుగుతుంటాయి. సమావేశంలో మాట్లాడుకున్నంత విదంగా పత్యక్షంగా ఆ మాటలు, ఆదేశాలు అమలు చేయటం అంత సులభం కాదన్న సంగతి అధికారులందరికి తెలిసిన విషయమే. అయితె నిజరూప దర్శనం రోజు మాత్రం ఆ ఐకమత్యం కనిపించలేదు...భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్న విషయం కళ్ళకు కట్టినట్లు ప్రత్యక్షంగా వీక్షించిన అధికారులే అందుకు సాక్ష్యం. ఇక అంతరాలయ దర్శనాల గందరగోళం అయితే అంతా ఇంతా కాదు. సాధారణంగా ఉత్సవ నిర్వహణ అంతా దేవాలయ శాఖ చేస్తూ ఉంటుంది. ఉత్సవ నిర్వహణ పేరుకి దేవాదాయ శాఖ అయినప్పటికీ రెవెన్యూ శాఖ పెద్దన్న పాత్ర పోషిస్తుంది. జరిగిన గందరగోళానికి సంబంధించి జిల్లా కలెక్టర్ విచారణ అధికారిగా జాయింట్ కలెక్టర్ ను నియమించిన సంగతి పాఠకులకు విదితమె. జాయింట్ కలెక్టర్ విశ్వనాథ్ చందనోత్సవం రోజు విధులు నిర్వహించిన అధికారులు, ఉద్యోగులందరినీ కలెక్టర్ కార్యాలయానికి పిలిపించి ఒక్కొక్కరిని విచారించి వారి నుండి వాంగ్మూలం తీసుకున్నారు. అయితె దేవస్థానంకు చెందిన ఓ ఉన్నతాధికారి నిత్యం కలెక్టర్ కార్యాలయానికి స్వామివారి నిర్మాల్య చందనం ప్యాకెట్లను తీసుకుని అక్కడ అధికారులను వారిని ఆ చందనంతో చల్లబరిచారని కొంత మంది సిబ్బందిలో గుస గుసలు వినిపిస్తున్నాయి. అందువల్ల అంత గందర గోళం జరిగిన ఎవరిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని, ఈ దేవస్థానంకు శాశ్వత ఈఓ లేకుండా ఇక ఇంచార్జ్ పాలనతోనే నడిపించేలా కనిపిస్తుందని ఏదైనా సంతకాలు కావలిస్తే ఈఓ ఉన్న ప్రదేశానికి వెళ్ళి పని కానిస్తే సరిపోతుందని భక్తులు అనుకుంటున్నారు. ఏది ఏమైనా చందనం పూతలో ఉన్న ఆ వరాహనారసింహుడు తప్పక తన నిజస్వరూపంతో పాప ప్రక్షాళణ చేస్తారని భక్తులు స్థానికులు అంటున్నారు.

సాయుధ పోరాట వీరుడు ‘అల్లూరి’

విశాలాంధ్ర - కొమ్మాది : స్వతంత్ర పోరాట యోధుడు మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 99వ వర్ధంతి సందర్భంగా మధురవాడ ఏరియా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో స్వతంత్ర నగర్ అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని కి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఏరియా కార్యదర్శి వాండ్రాసి సత్యనారాయణ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు మన విశాఖ జిల్లా పద్మనాభం మండలం పాండ్రంకి గ్రామంలో జన్మించి ఎన్నో పోరాటాలు చేసే వారు గిరిజనులు హక్కుల కోసం గిరిజనులు బానిస బ్రతుకులు కోసం ఎన్నో పోరాటాలు చేసేవారు. బ్రిటిష్ వారిన్ని గడగడ లాడించినటువంటి అల్లూరి సీతారామరాజు నర్సీపట్నం జిల్లా కేడి పేట వద్ద తెల్లవారుజామున సూర్య నమస్కారము చేస్తూనటువంటి అల్లూరి సీతారామ రాజును బ్రిటిష్ వారి చుట్టు ముట్టి ఎటువంటి ఆయుధ ములు, విల్లంబులు లేని సమయంలో ఆయనను హత్యమార్చారని అన్నారు ఈ కార్యక్రమంలో సి పి ఐ పార్టీ నాయకులు జి వేలంగణరావు, ఎమ్ఎ భేగం, త్రినాధ్, కుమార్, శివ పాల్గొన్నారు.

కూర్మన్న పాలెం : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితోనే విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట ఉద్యమాన్ని ఉధృతం చేయాలని స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు. రామ స్వామి యూనియన్ కార్యదర్శి డి సి హెచ్ వెంకటేశ్వర రావు పిలుపునిచ్చారు. స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో 99 వ అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఉక్కునగరం సిఐటియు కార్యాలయంలో మరియు జి. వి ఎం సీ 87వ వార్డు లో లక్ష్మి పురం లో గల అల్లూరి సీతారా మరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దీనికి ముఖ్యవక్తగా విచ్చేసిన డిసిహెచ్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేవలం ఐదు సంవత్సరాల లోనే స్వాతంత్రోద్యమ చరిత్రలో ప్రముఖమైన స్థానాన్ని అలాగే ఆ స్ఫూర్తితో 99 సంవత్సరాలు పాటు దేశ ప్రజల మనసులలో స్ఫూర్తిని నింపిన అల్లూరి మన వారసుడని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కెవిపిఎస్ నాయకులు చిరంజీవి, స్టీల్ సిఐటియు నాయకులు వి ప్రసాద్, కె పి సుబ్రహ్మణ్యం, మొహిద్దిన్, పుల్లారావు, శ్రీరామచంద్రమూర్తి, మనోజ్, సువర్ణ రాజు, కె. జగ్గారావు, సంతోషం కుమార్ రాజు, కె వీర స్వామి, శ్రీనివాస్, కె. ఆర్. కె రాజు, పార్థసారథి తదితరులతోపాటు కార్మికులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో : అల్లూరి సీతారామరాజు 99వర్ధంతి సందర్భంగా పూర్ణ మార్కెట్ అల్లూరి విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం. మన్మధరావు, ముఠా కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాల్గొని పూలమాల వేసి నివాళు లర్పించడం జరిగింది . సందర్భంగా ప్రసంగిస్తూ విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గ గడగడలాడించిన మహోన్నతమైన విప్లవ శక్తి అన్నారు . 27 సంవత్సరాలకే దేశానికి స్వతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన విప్లవ జ్యోతి అల్లూరి అన్నారు. సా యిదా పోరాటం ద్వారానే దేశానికి స్వతంత్రం వస్తుందని , అందుకోసం మన్యంలో గిరిజనులను ఐక్యం చేసి బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా యుద్ధాన్ని నడిపిన వీరుడు అల్లూరి, ఆ కాలంలో గిరిజనులను అత్యంత క్రూరంగా హింసించి, స్త్రీలపై అకృత్యాలు నిర్వహించి, గిరిజనులు చేత బ్రిటిష్ తెల్లదొరలు పనులు చేయించుకునేవారు. ఈ అన్యాయాన్ని చూసి భరించలేక గిరిజనులను ఐక్యం చేసి పోరాటం నిర్వహించిన మన్యం వీరుడు అల్లూరి అన్నారు, దేశం కోసం ప్రాణాలర్పించి స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని దేశ సంపదని కాపాడి బ్రిటిష్ వారిని తరిమికొట్టినవారు అప్పుడు ఉంటే, కేంద్రంలో పాలన సాగిస్తున్న మతోన్మాది బిజెపి పాలకులు స్వతంత్ర ఉద్యమంలో ఏమాత్రం పాల్గొనకుండా బ్రిటిష్ వారు ఒక్క మోచేతి నీళ్లు తాగారని అన్నారు. నేడు స్వతంత్ర అనంతరం ఏర్పాటయిన ప్రభుత్వ పరిశ్రమలను కారు చౌకుగా ప్రైవేటు వ్యక్తులకు తెగ నమ్ముతున్నారని తీవ్రంగా విమర్శించారు. లక్ష మందికి ఉపాధి కల్పిస్తున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను నేడు కాపాడుకోవాల్సిన బాధ్యత రాష్ట్రంలో ఉన్న ప్రతి కార్యక్రమంలో ముఠా కార్మిక మేస్త్రీలు ఎం. ఆదినారాయణ, ఏ .పైడిరాజు, బి .సాంబయ్య , ఎం. వెంకటరమణ, ఎం.కృష్ణ పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో : మన్యం ప్రజల ఆశాజీవి, సాయుధ పోరాట వీరుడు, బ్రిటిష్ వారి వెన్నులో వణుకు పుట్టించిన ఆంధ్ర రాష్ట్ర ధీరుడు, మన్యం వీరుడు, దివంగత శ్రీ అల్లూరి సీతారామరాజు అని , అటువంటి మహోన్నతమైన వ్యక్తి శ్రీ అల్లూరి సీతారామరాజు వారి 99 వ వర్ధంతి నేడు గౌరవప్రదంగా జరుపుకుంటున్నామని విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. ఆదివారం ఆమె జీవీఎంసీ డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరు సతీష్, జీవీఎంసీ కమిషనర్ సి.ఎం సాయికాంత్ వర్మ, ఉత్తర నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త , నెడ్కాప్ చైర్మన్ కె. కె. రాజు, కార్పొరేటర్ అనిల్ కుమార్ రాజు, జీవీఎంసీ అధికారులతో కలసి నగరంలో గల పార్క్ హెూటల్ జంక్షన్ నందు ఉన్న అల్లూరి సీతారామరాజు వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ, గొప్ప ఉద్యమ స్ఫూర్తి దారుడైన అల్లూరి సీతారామరాజు చిన్న వయసులో సాయుధ పోరాటంలో ప్రాణాలను కోల్పోవడం ఈ దేశానికి ఎన్నటికీ తీరని లోటు అని అన్నారు. అంతటి మహోన్నతమైన వ్యక్తికి ఈరోజు ఘన నివాళులు అర్పించుకోవడం మన అందరి అదృష్టంగా భావించాలని మేయర్ పేర్కొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : స్వాతంత్ర్య సమర యోధుడు విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా కలెక్టర్ అల్లూరి చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం చేత పీడింపబడుతున్న అమాయక గిరిజనులకు ఆయన అండగా నిలిచి పోరాడారని చెప్పారు. అమాయకులు బలహీన వర్గాల వారికి ఎక్కడ అన్యాయం జరిగినా వారి తరుపున నిలచి వారికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి పి.వెంకటరమణ చోడవరం, సబ్బవరం పాలిటెక్నిక్ కళాశాల వార్డెన్లు విద్యార్థులు పాల్గొన్నారు.

మల్కాపురం : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పశ్చిమ నియోజకవర్గం ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 99 వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం 63వ వార్డు అల్లూరి సీతారా మరాజు కాలనీలో గల అల్లూరి విగ్రహానికి పార్టీ నాయకులు కాండ్రేగుల సత్యాంజనేయ పోలమేల వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం మాట్లాడుతూ బ్రిటిష్ వారిని తరిమికొట్టిన మన్యం వీరుడు అల్లూరి ఆయన ఆశయాలను తీసుకొని యువకులు నేటి తరం ముందుకు నడవాలని పిలుపునిచ్చారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుడాల రాంబాబు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడం దుర్మార్గమని విశాఖ స్టీల్ ప్లాంట్ ని ప్రాణ త్యాగాలు చేసిన దానిని ప్రైవేట్ పరం చేస్తే ఊరుకోమని బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు నూనెల సూరిబాబు గండి అప్పారావు టీ కామేశ్వరరావు డి తిరుపతి తదితరులు పాల్గొన్నారు

పెందుర్తి : ఆయుధం లేకుండానే ఆంగ్లేయులను గడగడలాడించిన అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తితో విశాఖ ఉక్కు పరిరక్షణకు ఉద్యమం సాగించాలని సిపిఐ విశాఖ జిల్లా కార్యవర్గసభ్యులు ఆర్. శ్రీనివాసరావు ప్రజలకు పిలుపునిచ్చారు. అల్లూరి 99వ వర్ధంతి సందర్భంగా జీవీఎంసీ 97 వార్డు, సుజాతనగర్ సమీపంలోని గిరిప్రసాదనగర్ సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ విశాఖ జిల్లా పాండ్రంకిలో పుట్టిన అల్లూరి పోరాటపటిమను జిల్లా యువత అలవర్చుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేకవిధానాలపై ఉద్యమం మరింత ఉద్రుతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ పెందుర్తి మండల శాఖ కార్యదర్శి అసిరినాయుడు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మధురవాడ : మద్యం స్వాతంత్ర పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు 99వ వర్ధంతి సందర్భంగా మధురవాడ ఏరియా సి పి ఐ పార్టీ ఆధ్వర్యంలో స్వతంత్ర నగర్ అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని కి పూలమాలలు వేసి నీవాళ్ళు అర్పించారు. ఏరియా కార్యదర్శి వాండ్రాసి సత్యనారాయణ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు మన విశాఖ జిల్లా పద్మనాభం మండలం, పాండ్రంకి గ్రామంలో జన్మించి గిరిజనుల హక్కుల కోసం, వారి బానిస బ్రతుకులు విముక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసి,బ్రిటిష్ వారిన్ని గడగడ వెల్లడించారని, నర్సీపట్నం జిల్లా కేడి పేట వద్ద తెల్లవారు జామున ఆయన సూర్య నమస్కారము చేస్తుండగా అల్లూరి సీతారామ రాజును బ్రిటిష్ వారు చుట్టు ముట్టి నిరాయుధుడుగా ఉన్న సమయంలో ఆయనను హతమార్చారని ఆ దురటన జరిగి నేటీకి 99 సంవత్సరాలని తెలిపిన ఆ మధ్యం వీరు నికిఘన నివాళు అర్పించారు. ఈ కార్యక్రమంలో సి పి ఐ పార్టీ నాయకులు జి వేలంగణరావు, ఎమ్ ఎ భేగం, త్రినాధ్, కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు. పౌరసంక్షేమ సంఘం. అదే అల్లూరి విగ్రహానికి మధురవాడ పౌరసంక్షేమ సంఘం వారు కూడా పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.

విశాఖ : అల్లూరి సీతారామరాజు పోరాటం వల్ల దేశానికి స్వాతంత్రం వచ్చి చాలా ఏళ్ళు గడిచినా ఆర్థిక అసమానతలు ఇంకా కొనసాగుతున్నాయని సిపిఐ సీనియర్ నాయకులు అల్లు బాబూరావు అన్నారు. అల్లూరి 99వ వర్ధంతి సందర్భంగా చిట్టివలస లేబర్ యూనియన్ భవనంలో వర్ధంతి సభ జరిగింది. సీతారామరాజు ఫోటోకి పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ దారిద్ర్య రేఖకు దిగువున కోట్ల మంది ఉన్నారని అన్నారు. ఏ ప్రభుత్వాలు వచ్చినా పేదవారి జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు తగిన చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కమ్యూనిస్టు పార్టీలన్నీ విలీనమై ప్రజలను అందరినీ ఐకమత్యం చేసి పోరాటాలు చేసినప్పుడే హక్కులు సాధించగలమని అభిప్రాయపడ్డారు. మోర అప్పలరాజు మాట్లాడుతూ సీతారామరాజు జీవిత చరిత్రను వివరించారు. అంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి సత్యరావు సీతారామరాజు గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రములో స్థానిక సిపిఐ నాయకులు కానూరి రాంబాబు, తూతిక సోమరాజు, నూలు ఆదినారాయ, అల్లం గోవిందరావు, సూర్యనారాయణ, సీహెచ్ అప్పారావు, అల్లు చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని గిరిజనుల సంక్షేమం అభివృద్ధి కోసం పునర్ అంకితం కావాలని, గిరిజన సంఘం మండల కార్యదర్శి పూణెం ప్రదీప్ కుమార్ పేర్కొన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 99వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మండల కేంద్రం రేకపల్లిలోని సిపిఎం కార్యాలయ ఆవరణలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమండలంలోని గిరిజనుల సామాజిక, ఆర్థిక పరిస్థితులను చూసి చలించిపోయి వారి సమస్యలు పరిష్కరించటానికి, వారి సంక్షేమమే ధ్యేయంగా బ్రిటిష్ పాలకులను ఎదిరించి పోరాడిన అల్లూరి సీతారామరాజు మనందరికీ స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. ఈ కార్య క్రమం లో పూనం సత్యనారాయణ సోయం చినబాబు, సోడి మల్లయ్య నాలారపు ప్రకాష్ రావు పి. సత్తిబాబు ఎస్ సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : తెల్లవారిని తరిమికొట్టిన అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజన్న మండలంలో తుమ్మపాల మేజర్ పంచాయతీలో అల్లూరి సీతారామరాజు 99 వ వర్ధంతి సందర్భంగా అల్లూరి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు మాట్లాడుతూ తెలుగు వారి పౌరుష ప్రతీక, విప్లవ వీరుడు 27 సంవత్సరాల యుక్త వయస్సు లోనే దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన యోధుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వియ్యపు రాజు, కొల్లి సత్యారావు, బర్ని కాన సాయి, నరేంద్ర,శివ తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం : దేశానికి స్వతంత్రం రావడానికి అల్లూరి సీతారామరాజు చేసిన పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు అన్నారు . అల్లూరి 99 వ వర్ధంతి సందర్భంగా దానికి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న అల్లూరి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులను గడగడలాడించి స్వాతంత్రం రావడానికి ప్రాణత్యాగం చేసిన అల్లూరి సీతారామరాజు మళ్ళీ పుట్టాలని ఈ సందర్భంగా వారు కొనియాడారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎల్వి రమణ,జి.గురుబాబు, డి సి హెచ్ రాజబాబు తదితరులు పాల్గొన్నారు

విశాఖ : అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సమాయత్తం కావాలని సీపీఐ తూర్పు నియోజకవర్గం కార్యదర్శి షేక్ రెహమాన్ పిలుపునిచ్చారు. జిల్లా సమితి సభ్యురాలు ఏ దేవుడమ్మ,13వ వార్డు కార్యదర్శి కె. లక్ష్మణరావు, సిహెచ్. కాసుబాబు. బి చిరంజీవి షేక్ మస్తాన్ బీ తదితరులు పాల్గొన్నారు.

పాడేరు : గిరిజనుల సామాజిక, ఆర్థిక పరిస్థితులను చూసి చలించిపోయి వారి సమస్యలు పరిష్కరించటానికి, వారి సంక్షేమమే ధ్యేయంగా బ్రిటిష్ పాలకులను ఎదిరించి పోరాడిన అల్లూరి సీతారామరాజు మనందరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్ కొని యాడారు. ఆదివారం అల్లూరి సీతా రామరాజు 99వ వర్ధంతిని పురష్కరించుకొని కలక్టరేట్ ఆవరణలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ, అటువంటి మహనీయుని ఆదర్శాలు స్ఫూర్తిగా తీసుకుని గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం పునరంకితం అవుదామని కలక్టర్ పిలుపునిచ్చారు. అల్లూరి సేవలను, బ్రిటిష్ వారిపై అల్లూరి తిరుగుబాటు నుస్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలక్టర్ జే. శివ శ్రీనివాసు, డిఆర్ఓ పి. అంబేద్కర్, కలక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెదగంట్యాడ : స్వాతంత్ర సమర యోధుడు, స్వర్గీయ అల్లూరి సీతారామరాజు ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐ పేర్కొంది. పెద గంట్యాడ పో తిన సన్యాసిరావు భవన్ లో అల్లూరి సీతారామరాజు 99 వ వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అల్లూరి చిత్ర పటానికి సీపీఐ శ్రేణులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గాజువాక నియోజక వర్గ సీపీఐ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ మన్యం ప్రజల హక్కుల కోసం అల్లూరి నిరంతరం పోరు సాగించారని అన్నారు. ఆయన చేసిన పోరాటాలు ప్రజలందరికీ స్ఫూర్తి దాయక మన్నా రు. అల్లూరి సీతారామరాజు ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎ ట్లేటీ శ్రీనివాసరావు, జి. ఆనంద్ , కె.అచ్యుత రావు, పి.దుర్గారావు, సోమేష్, కె.మాధవ రావు, మహిళా సమాఖ్య నాయకురాలు కె.వనజాక్షి, పిల్లా సూర్య పద్మ తదితరులు పాల్గొన్నారు.

తగరపువలస : పద్మనాభం మండలం లో పాండ్రంకి గ్రామంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మహంతి అప్పల రమణ ఆధ్వర్యంలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజేపి విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ పాల్గొని, ఆయన మాట్లాడుతూ, అల్లూరి సీతా రామరాజు యువతకు ఆరాధ్యుడు.పాండ్రంగి గ్రామంలో పుట్టి పెరిగిన మన్యం గుండె గుడిలో కొలువైన దేవుడు.మ బ్రిటిష్ ప్రభుత్వాన్ని హడలగొట్టిన ధీరుడు తెలుగు జాతిని వెలుగులోకి తెచ్చిన ప్రభాకరుడు.మన్యం ప్రజలు కొలుచుకొన్న శ్రీ రామ చంద్రుడు.శ్రీ అల్లూరి సీతారామరాజు శతాబ్ది వర్ధంతి సందర్భంగా ఆ మహావీరునకు శ్రద్ధాంజలి ఘటిస్తూ ఘన నివాళులు అర్పిస్తున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. బిజెపి పద్మనాభం మండల అధ్యక్షులు రెడ్డి పల్లి శ్రీనివాసరావు, జిల్లా కిసాన్ మోర్చ నాయకులు సారిక ప్రకాష్,బిజేపి మండల ప్రధాన కార్యదర్శి,పాలురి కృష్ణారావు, మళ్ళారపు కృష్ణ, బిజెపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

తక్షణం స్టీల్ కార్మికులకు నూతన వేతనాలు అమలు చేయాలి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : ప్రభుత్వ ఆదేశాలతో స్థానిక స్టీల్ యాజమాన్యం కార్మికుల నూతన వేతనాల అమలుపై చేస్తున్న తప్పుడు ప్రచారాలను తక్షణం ఆపాలని, తక్షణం విశాఖ స్టీల్ కార్మికులకు నూతన వేతనాలు అమలు చేయాలని అఖిల భారత సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ ప్రభుత్వ, యాజమాన్యాలు హెచ్చరించారు. నేడు స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో ఉక్కు నగరం యూనియన్ కార్యాలయంలో స్టీల్ సిఐటియు ముఖ్య కార్యకర్తలు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అఖిల భారత సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ మాట్లాడుతూ ఎన్ జె సి ఎస్ స్ఫూర్తికి పూర్తి విరుద్ధంగా నేడు స్టీల్ కార్మికుల వేతన ఒప్పందం జరిగిందని ఆయన అన్నారు. ప్రతి వేతన ఒప్పందం ప్రతి ఒక్క యూనియన్ అంగీకారంతోనే ఇప్పటివరకు జరిగి కార్మికులకు అమలవుతున్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కానీ నేడు దానికి విరుద్ధంగా మెజారిటీ నిర్ణయాన్ని అంగీకరిస్తున్నామని ప్రభుత్వ ఆదేశాలతో స్టీల్ యాజమాన్యం చెప్పడం దుర్మార్గమని ఆయన అన్నారు. ఈ ఎం ఓ యు లో స్టీల్ కార్మికుల ఆర్థిక ప్రయోజనాలు విఘాతంతో పాటు నూతన కార్మికుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతుందని ఆయన వివరించారు. కనుక సిఐటియు ఈ ఎం ఓ యు పై సంతకం చేయలేదని, నూతన ఏం వో యు ద్వారా కార్మిక ప్రయోజనాలను రక్షించే విధంగా యాజమాన్య ప్రతిపాదనలతో ముందుకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ అస్తవ్యస్త నిర్ణయాలతో నేడు అమలవుతున్న స్టీల్ కార్మికుల వేతనాలపై కార్మికులలో అశాంతి నెలకొన్నదని, అలాగే అమలు కానిచోట కార్మికులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆదేశాలతో స్టీల్ యాజమాన్యాలు అనుసరిస్తున్న వైఖరిపై మార్పు కోరుతున్నామని లేని పక్షంలో తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోక తప్పదని ఆయన హెచ్చరించారు. స్టీల్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి లలిత్ మిశ్రా మాట్లాడుతూ కార్మిక సంఘాల ఐక్యతను విఘాతం చేయడం కోసం యాజమాన్యం చేసిన కుట్రలో కొన్ని యూనియన్లు భాగస్వామ్యం కావడం దురదృష్టకరమని ఆయన స్పష్టం చేశారు. ఎన్నడూ లేని విధంగా నూతన వేతన ఒప్పందంపై అలుముకున్న నీలి నీడలను కార్మిక వర్గ ఐక్యతతో విచ్ఛిన్నం చేయాలని ఆయన అన్నారు. స్టీల్ కార్మిక వర్గం ఐక్యంగా సత్యాన్ని గ్రహించి ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అఖిలభారత సిఐటియు కోశాధికారి సాయిబాబా మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం పోట్లాడుతున్న కార్మిక సంఘాలను, దేశానికి సంపదను సృష్టిస్తున్న దేశసంపదను కార్పొరేట్ శక్తులకు ధారపోయడమే బిజెపి విధానమని ఆయన తీవ్రంగా విమర్శించారు. కనుక దీనికి వ్యతిరేకంగా ప్రతిఘటిస్తూ మనలను మనం కాపాడుకుంటూ దేశాన్ని కాపాడవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని ఆయన అన్నారు. కనుక ఈ దేశభక్తియుతమైన పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సిఐటియు ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు, జిల్లా నాయకులు జగ్గు నాయుడు, కె ఎం శ్రీనివాస్, ఎన్ రామారావు 78 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు, స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె అయోధ్యరామ్, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వైటిదాస్, యు రామస్వామి, స్టీల్ సిఐటియు నాయకులు పి శ్రీనివాసరాజు, యు వెంకటేశ్వర్లు, టివి కె రాజు, పుల్లారావు, యు మరిడయ్య, గంగాధర్, కె వి సత్యనారాయణ, నీలకంఠం, బి ఎన్ మధుసూదన్, డి ఎస్ ఆర్ సి మూర్తి, కె సత్యనారాయణ, శ్రీరామ చంద్ర మూర్తి, మురళి, భానుమూర్తి, డి ఎస్ వి ఎస్ శ్రీనివాస్, మొహిద్దిన్, బందోపాధ్యాయ మార్పు దానయ్య, తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు మరియు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

గిరిజన చట్టాల రక్షణకు ఆదివాసీ యువత ముందుకు రావాలి

విశాలాంధ్ర - రంపచోడవరం : అధికారంలో ఉన్న బి.జె.పి,వైసీపీ లు రోజురోజుకు ఆదివాసీ చట్టాలను కాలరాస్తూ ఆదివాసీ సమాజం పై తీవ్రమైన దాడి ని పెంచుతున్నాయి అని, ఆదివాసీ చట్టాలు కాపాడబడలంటే గిరిజన యువతీ,యువకులు చైతన్యవంతంగా ఉద్యమాల్లోకి రావాలని గిరిజనసంఘం జిల్లా కార్యదర్శి పులి.సంతోష్ కుమార్, జిల్లా నాయకులు సీసం.సురేష్ లు పిలుపునిచ్చారు. ఆదివారం చింతూరు మండలం ఎర్రంపేట గ్రామంలో గిరిజనసంఘం ఆధ్వర్యంలో మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతిని జరిపారు. ముందుగా అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సభలో పాల్గొని వారు మాట్లాడుతూ గిరిజనులకు అండగా నిలబడి బ్రిటీష్ వారు చేస్తున్న దోపిడీకి,వివక్షతకు వ్యతిరేఖంగా అనేక ఉద్యమాలు నడిపిన వీరోచిత ధీరుడు అల్లూరి అని కొనియాడారు.తమ ప్రాణాలను తృణ ప్రాయంగా పెట్టి పోరాడిన ధైర్యవంతుడని అన్నారు. అనేక మంది వీరుల పోరాట ఫలితంగా గిరిజనులకు చట్టాలు,హక్కులు కల్పించబడ్డాయని వాటిని నేడు ఈ బూర్జువా పాలకులు వారి స్వార్థప్రయోజనాల కొరకు ఆదివాసీల జి.ఓ లను తీసివేస్తూ..చట్టాలను తుంగలో తొక్కుతున్నాయని అన్నారు.నేడు 3 జి.ఓ ను రద్దు చేస్తూ....బోయలను యస్.టి జాబితాలో కలుపుతూ 52 జి.ఓ తీసుకురావడం మరింత దుర్మార్గమైన విధానాలని మండిపడ్డారు. ప్రస్తుతం బి.జె.పి,వై.సి.పి లు అధికారంలోకి వచ్చాక మరింత దాడి ఆదివాసి చట్టాలపై పెరిగిందని, మన హక్కులు....చట్టాల రక్షణకు అల్లూరి స్ఫూర్తితో ఆదివాసీ యువత ఉద్య మించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోగిరిజన సంఘం మండల అధ్యక్షుడు పాండ్రుం, నాగార్జున, సుబ్బారావు, శ్యామల, తమ్మయ్య, కారం, సుందరయ్య, పాండ్రుం ముత్తమ్మ, కారం, అమల, శ్యామల, సాయమ్మ, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

విప్లవ వీరుడు అల్లూరికి శత వర్ధంతి నివాళి

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : మన్యం పోరాటయోధుడు విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి సందర్భంగా కొయ్యూరు మండలం మంపలో జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పడాల వీరభద్రరావు సారధ్యంలో సంఘ సభ్యులు ఇతర ప్రముఖులు మంప స్మారక మందిరంలోని అల్లూరు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం తుని లైన్స్ క్లబ్ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన గేటును లాంఛనంగా ప్రారంభించారు. మంప గ్రామానికి చెందిన సుమారు 100 మంది వృద్ధ గిరిజన మహిళలకు సంఘం తరపున చీరలు పంపిణీ చేశారు. మంప రేవళ్లు సబ్ సెంటర్లుకు చెందిన సీహెచ్ఓలు, వైద్య సిబ్బంది పీ.దుర్గాభవానీ, సుహాసిని, వరలక్ష్మి ఎస్.దుర్గాభారతి, జీ.రవి ఆధ్వర్యంలో స్మారక మందిరం ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి మందులు పంపిణీ చేసారు. మంప సర్పంచ్ ఇంగువ త్రినాధ మూర్తి పడాల్, పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్ సంఘ సభ్యులు శ్యామల వరలక్ష్మి ,ఎస్ రాజు, లక్కాకుల బాబ్జి, ఎం బూర్గులయ్య, వి రమణమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు పడాల వీర భద్రరావు మాట్లాడుతూ గిరిజనులు సంక్షేమం కోసం ప్రాణత్యాగం చేసిన అల్లూరికి నేటి పాలక ప్రభుత్వాలు సరైన గుర్తింపు ఇవ్వటం లేదన్నారు, గిరిజన యువతకు తగిన ఉద్యోగ, ఉపాధి అవ కాశాలు కల్పించేందుకు, అటవీ ఉత్పత్తులు ద్వారా చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అనంతరం మంప పంచాయతీ సర్పంచ్ ఇంగువ త్రినాధ మూర్తి పడాల్, పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్,తుని ప్రాంతానికి లయన్స్ క్లబ్ ప్రతినిధులు టీవీ.శ్రీనివాస్, ఉపాధ్యాయిని, సంఘ సేవకురాలు వాడపల్లి వెంకట రమణమ్మ ,నాటక రంగ నటుడు టీవీ మోహన్ రావు, లక్కాకుల బాబ్జి,శ్యామల వరలక్ష్మి, సీనియర్ జర్నలిస్టు పీవీ.సత్య నారాయణ రావు తదితరులకు అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవ స్థాపక అధ్యక్షుడు పడాల వీరభద్రరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది. దాతలు సహకారంతో సుమారు 500 మందికి అన్నదానం ఏర్పాటు చేశారు.

అల్లూరి పోరాటం భావితరాలకు స్ఫూర్తి

శాసనసభ్యురాలు భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర - కొయ్యూరు : మన్యం వీరుడు అల్లూరి సీతారా మరాజు ఓ పోరాట స్ఫూర్తి అని పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు.కొయ్యూరు మండల కేంద్రంలో ఆదివారం అల్లూరి సీతారామరాజు శతవర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి , జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ , ఐటీడీఏ పీవో అభిషేక్ పలువురు ప్రజాప్రతినిధులు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి, అల్లూరి అనుచరులైన గాంమల్లుదొర, గాంగంటందొర,బోనంగి పండుపడాల్ విగ్రహాలకు పూలుమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అల్లూరి వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి జడ్పీ చైర్ పర్సన్ సుభద్ర పిఓ అభిషేక్ మాట్లాడుతూ భావితరాలకు అల్లూరి పోరాట స్ఫూర్తి గుర్తుండిపోయేలా మన ప్రాంతానికి అల్లూరి సీతారామరాజు జిల్లాగా నామకరణ చేయడం నిజంగా శుభ పరిణామమన్నారు. గిరిజనుల భూమి కోసం,భుక్తి కోసం అల్లూరి సీతారామరాజు, మల్లుదొర,గంటన్నదొర,బోనంగి పండు పడాల్ వంటి వారంతా పోరాడారని, వాళ్ల పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. లంబసింగిలో రూ.35కోట్లతో నిర్మిస్తున్న గిరిజన స్వతంత్ర పోరాట యోధుల మ్యూజియం ఏ మాదిరిగనైతే ఉండబోతుందో కొయ్యూరులో కూడా ఆ తరహా మ్యూజి యాన్ని నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జైతి రాజులమ్మ, వైస్ ఎంపీపీలు అప్పన వెంకటరమణ, అంబటి నూకాలమ్మ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ముసలినాయుడు, ట్రైకార్ డైరెక్టర్ సరస్వతి, సుర్ల లోవరాజు, వైసీపీ మండల ప్రెసిడెంట్ జల్లి బాబులు, మండల ఇన్‌చార్జ్ సుధాకర్, రాజ ఒమ్మంగి ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ అచ్చిరాజు, సీనియర్ నాయకులు గాడి సత్తిబాబు, గంగాధర్, పీఏసీఎస్ చైర్మన్ సుమర్ల సూరిబాబు, వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బస్ షల్టర్ ప్రారంభించిన అనంత బాబు

విశాలాంధ్ర - అడ్డతీగల : అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మండలకేంద్రంలో అకిరి నాగేశ్వరి (లేటు) ఆకిరి శ్రీను (లేటు) జ్ఞాపకార్థం ఆకిరి కుటుంబ సభ్యులు జిల్లాపరిషత్ హైస్కూల్ వద్ద నిర్మించిన బస్ షెల్టర్‌ను అనంత బాబు ఆదివారంప్రారంభించారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు ఆకిరి వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మోదకొండమ్మ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం

విశాలాంధ్ర - పాడేరు : స్థానిక గిరిజనుల ఇలా వేల్పు ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలకు సర్వం సిద్ధం చేస్తున్నట్లు ఆలయ,ఉత్సవ కమిటీ తెలిపారు. ఆదివారం స్థానిక అమ్మవారి ఆలయ ప్రాంగణంలో మోదకొండమ్మ గిరిజన జాతర మహోత్సవాల వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈనెల 14,15,16 తేదీలలో స్థానిక మోదకొండమ్మ ఉత్సవాలను గిరిజన జాతర మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడానికి కార్యక్రమ వాల్ పోస్టర్లను ముఖ్య అతిధులు స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సుధాకర్, మేజర్ పంచాయతీ సర్పంచ్ ఉషారాణి చేతుల మీదుగా ఆవిష్కరింప చేశారు.ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కోట్ల గుల్లి సింహాచలం నాయుడు మాట్లాడుతూ.. భక్తులు, ప్రజలు, అధికారులు,ప్రజా ప్రతినిధుల సహకారంతో గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు అండదండలతో కార్యక్రమాలను ముందుకు నడిపిస్తున్నామని పేర్కొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, డా నర్సింగరావు సహకారం తో ముందుకు సాగుతున్నామని అన్నారు.అనంతరం ఉత్సవ కమిటీ అధ్యక్షులు పిన్నయ్య దొర మాట్లాడుతూ..ఉతరాంధ్ర ప్రజల ఇలావేల్పు గిరిజనుల ఆరాధ్య దైవం మోదకొండమ్మ ఉత్సవాలను అతి వైభవంగా నిర్వహించేందుకు భక్తులు ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలు సహాయ సహకారాలతో కార్యక్రమాన్ని ముందుకు నడిపిస్తున్నామని అన్నారు. ఆలయ కమిటీ చైర్మన్, ఆధ్యాత్మిక బృందం సహకారంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. అనంతరం కొట్టగుల్లి సుబ్బారావు మాట్లాడుతూ అమ్మవారి జాతర మహోత్సవాలు మూడు రోజులపాటు అతి వైభవంగా నిర్వహించేందుకు కార్యచరణ సిద్ధం చేశామని గ్రామపురవీధులలో విద్యుత్ అలంకరణతో ప్రతిబింబిస్తామని తెలిపారు. మూడు రోజులు పాటు ప్రత్యేక ఆకర్షణ గా సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఎక్కడ ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ నలుమూలల భారీ భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు పోలీస్ శాఖ పేర్కొన్నారని అన్నారు. ఆలయ ధర్మకర్తలు ఆలయ కమిటీ చైర్మన్ కార్యదర్శులు ఆధ్యాత్మిక బృందం ప్రజాప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వం అధికారుల సహకారంతో ప్రజలందరి అండదండలతో ఈ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.భక్తులు ప్రజలంతా సహకరించి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. స్థానిక అన్ని ప్రభుత్వ శాఖ లా అధికారులు, తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, భక్తులు, ప్రజలు అందరి సహాయ సాకారాలతో ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శిలు కొండబాబు,ప్రసాద్ నాయుడు,కమిటీ సభ్యులు నానిపాత్రుడు, తదితరులు పాల్గొన్నారు.

క్షత్రియ పరిషత్ ఆధ్వర్యంలో అల్లూరి వర్ధంతి

విశాలాంధ్ర - నర్సీపట్నం : అల్లూరి 99 వ వర్ధంతి కార్యక్రమన్ని క్షత్రియ పరిషత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు చేసిన త్యాగాలను కొనియాడారు. అల్లూరి పోరాట స్ఫూర్తి నేటి తరం యువత పునికి పుచ్చు కోవాలని పిలుపు నిచ్చారు. కార్య క్రమంలో నర్సీపట్నం ప్రెశిడెంట్ శ్రీరామరాజు, ట్రెజరర్ సతీష్ రాజు, చక్రపాణిరాజు, ప్రసాదరాజు, రవివర్మ, రామ చంద్రరాజు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : రాజవొమ్మంగి ఎస్ ఐ టిజివిఎన్ ప్రసాద్ మాట్లాడుతూ మైనర్లు వాహ నాలు నడిపిన, వారికి వాహనాలు ఇచ్చిన కఠిన చర్యలుం టాయని తెలిపారు, వేసవి సెలవులు కావడంతో మైనర్లు వాహనాలతో రోడ్లపైకి వచ్చి అనేక ప్రమాదాలకు గురువుతున్నారని ,తోటి ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు, వీరిని అదుపు చేసేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని, డ్రైవింగ్ లైసెన్స్, వాహన రీకార్డ్స్ లేని వారిని అదుపులోకి తీసుకుంటామని తెలిపారు,లైసెన్సు లేకుండ ఎవరి వాహనంతో అయిన ప్రమాదానికి గురైన,ఎదుటివారిని ప్రమాదానికి గురి చేసిన వాహనం నడిపిన వారితోపాటు వాహన యజమానికి శిక్ష పడుతుందని తెలిపారు.

కూలిన నిర్మాణాలు.. త్రుటిలో తప్పని ప్రమాదం

విశాలాంధ్ర - పాయకరావుపేట : పట్టణంలోని సూర్య మహల్ థియేటర్ పక్కన ఉన్న చాలా ఏళ్ల క్రితం నాటి భవనం యొక్క ముందు భాగంలోని ప్రహరీ గోడలు కూలిపోయాయి. భవనంలో టైలరింగ్, స్వీట్స్, మంగలి షాపులు ఉన్నాయి. పక్కనే హోటల్ కూడా ఉంది. నిత్యం ప్రజలతో ఆ ప్రాంతం రద్దీగా ఉంటుంది. ఆదివారం ఉదయం ప్రహరీ గోడలు కూలే సమయానికి దుకాణాలు తెరిచి ఉన్న ఆ ప్రాంతంలో దుకాణ యజమానులు తప్ప మిగిలిన వారు ఎవరూ లేరు. లేదంటే ప్రహరీ గోడ కూలే సమయానికి దుకాణాల వద్ద కస్టమర్లు ఉంటే పెద్ద ఎత్తున ప్రమాదం జరిగి ఉండేదని పలువురు అభిప్రాయ వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే చొరవతో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయానికి శ్రీకారం

విశాలాంధ్ర - పెందుర్తి : మండలంలోని చింతల అగ్రహారం పంచాయతీ, లక్ష్మీపురం శివారు గవరపాలెం పాత రైల్వే గేట్ సమీపంలో మద్విరాట్ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణానికి పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు తదితరులు ఆదివారం ఉదయం శంకుస్థాపన చేశారు. శ్రీ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు చాలా కాలంగా పోతులూరి ఆలయ నిర్మాణం కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఎమ్మెల్యే చొరవతో ఇన్నాళ్లకు వారి కళ నెరవేరుతోంది. ఆలయం కోసం స్థలం ఏర్పాటు చేయడంతో పాటు ఆర్థిక సాయం అందించి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం నిర్మాణానికి ఎమ్మెల్యే అదీప్ రాజ్ ప్రత్యేక చొరవ చూపించారు. అలాగే ఆలయం నిర్మాణానికి అన్ని విధాల సాయం అందిస్తానని ఈ సందర్భంగా శ్రీ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘానికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బయలుపూడి భగవాన్ జైరాం, సంఘం అధ్యక్షులు నరవ సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు నరవ సతీష్, కార్యదర్శి నక్క రామారావు, సహాయ కార్యదర్శి నరవ సూరిబాబు, కోశాధికారి అలమండ అప్పలాచారి. కార్యవర్గ సభ్యులు నరవ మోహన్, నరవ మురళి, రీసుసాంబమూర్తి, నరవ చిరంజీవి, నక్క శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మోదకొండమ్మ తల్లి జాతరకు పకడ్బంది ఏర్పాట్లు

విశాలాంధ్ర - హుకుంపేట : హుకుంపేటలో 7, 8, 9 .ఈ మూడు రోజులు జరుగు మోదకొండమ్మ తల్లి జాతర ఉత్సవాలకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని పాడేరు సీఐ సుధాకర్ తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎటువంట అసౌకర్యాలు కలుపుకుండా సుమారు 60 మంది పోలీస్ సిబ్బందిని మరియు 20 మంది మహిళా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశామని తెలిపారు. జాతరలో ఎటువంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా గ్రామాన్ని దిగ్బంధంలోకి తీసుకున్నామని ఎప్పటికప్పుడు ప్రతి వారిని క్షుణ్ణంగా పరిశీలించి గ్రామంలోకి వదులుతున్నామని తెలిపారు. అలాగే ద్విచక్ర వాహనాలు ,గాని ఆటో రిక్షాలు, కానీ కార్లు ,బస్సులు, వెళ్లేందుకు వేరే రహదారులు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. అదే కాక భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలిగిన ఆకతాయిలు అసభ్యకరంగా ప్రవర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఆయనకోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ ఐ సతీష్, పోలీస్ సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

09న తెరువనున్న నెక్సస్ సెలెక్ట్ ట్రస్ట్ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ)

విశాలాంధ్ర - విశాఖ సిటీ : భారతదేశంలో అతి పెద్ద వినియోగ కేంద్రాల పోర్ట్‌ఫోలియో కలిగిన నెక్సస్ సెలెక్ట్ ట్రస్ట్ తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్‌ను మే 09, 2023న తెరువనుంది. ఈ ట్రస్ట్‌కు 17 అత్యుత్తమ శ్రేణి నగర వినియోగ కేంద్రాలు , రెండు కాంప్లిమెంటరీ హోటల్స్ ఎసెట్స్, మూడు కార్యాలయాల ఎస్సెట్స్ ఉన్నాయి. ఈ ఐపీఓ ద్వారా 32,000.00 మిలియన్ రూపాయలను సమీకరించనున్నారు. ఈ ఐపీఓలో భాగంగా 14000.00 మిలియన్ రూపాయల విలువ కలిగిన షేర్లను తాజాగా జారీ చేయనుండగా, 18,000.00 మిలియన్ రూపాయల షేర్లను విక్రయాలకు అందుబాటులో ఉంచనున్నారు.ఈ ఆఫర్ ప్రైస్ బ్యాండ్‌ను యూనిట్‌కు 95 రూపాయల నుంచి 100 రూపాయల నడుమ స్థిరీకరించారు. బిడ్/ఆఫర్ ముగింపు తేదీ 11 మే 2023 కాగా, యాంకర్ ఇన్వెస్టర్ల కోసం మే08, 2023న బిడ్ తెరుస్తారు. ఆసియా పసిఫిక్ ఛైర్మన్ మరియు హెడ్ ఆఫ్ రియల్ ఎస్టేట్ ఆసియా, బ్లాక్‌స్టోన్ క్రిస్ హెడీ, నెక్సస్ సెలెక్ట్ మాల్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ చీ ఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దలిప్ సెహగల్ మాట్లాడుతూ భారతదేశపు రిటైల్ ప్రయాణంలో భాగమైనందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఆఫర్‌కు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌లలో బోఫా సెక్యూరిటీస్ ఇండియా లిమిటెడ్, యాక్సిస్ క్యాపిటల్ లిమిటెడ్, సిటీ గ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హెచ్ఎస్‌బిసి సెక్యూరిటీస్ అండ్ క్యాపిటల్ మార్కెట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ లిమిటెడ్, జెఎమ్ ఫైనాన్షియల్ లిమిటెడ్, జెఎమ్ ఫైనాన్షియల్ లిమిటెడ్, ఇండియా. ఆర్గాన్ ప్రైవేట్ లిమిటెడ్ కోటక్ మహీంద్రా క్యాపిటల్ కంపెనీ లిమిటెడ్, మోర్గాన్ స్టాన్లీ ఇండియా కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఎస్బిఐ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ వున్నాయి.

సవీతా ట్రాన్స్‌డిసిప్లీనరీలో 100 ఉత్తమ పోస్టర్లకు మెడల్స్ ప్రధానం

విశాలాంధ్ర- విశాఖ సిటీ : సిమాట్స్ ఇంజినీరింగ్ (ఎస్ఎస్ఈ) తమ వార్షిక సవీతా ట్రాన్స్‌డిసిప్లీనరీ వార్షిక పరిశోధన సమావేశాన్ని చెన్నైలోని సవీతా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ టెక్నికల్ సైన్సెస్ వద్ద నిర్వహించిందనీ సిమాట్స్ ఇంజినీరింగ్ డైరెక్టర్ డాక్టర్ రమ్య దీపక్, సిమాట్స్ ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి రమేష్, వెల్లడించారు. భవిష్యత్‌పై దృష్టి కేంద్రీకరించిన పరిశోధనా సదస్సుగా ఆవిష్కరణ సృజనాత్మకతపై సిమాట్స్ ఇంజినీరింగ్ దీనిని నిర్వహించడంతో పాటుగా ఇంజినీరింగ్, సాంకేతికత అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుందన్నారు. సవీతా ట్రాన్స్‌డిసిప్లీనరీ యాన్యువల్ రీసెర్చ్ (స్టార్) సదస్సులో 100 అత్యుత్తమ పోస్టర్స్‌కు సర్టిఫికెట్లు మెడల్స్‌ను సిమాట్స్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్ ఎం వీరైయన్ అందజేశారన్నారు. ఈ సదస్సులో దాదాపు 1000 మంది తమ పోస్టర్లను ప్రదర్శించారు.

పిడుగు పడి రెండు ఆవులు మృతి

విశాలాంధ్ర - ఎటపాక : పిడుగు పడి రెండు ఆవులు మృతి చెందిందినవి. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మండలం లోని ఎటపాక మండలం వినాయక పురం గ్రామానికి చెందిన రైతు కణితి గోపయ్య తన పశువులను వ్యవసాయ పొలంవద్ద కట్టేసి ఉంచి నారు. ఆవు పిడుగు పడి ఆవులు మృతి చెందింది. ఒక్కొక్క ఆవు సుమారు రూ.70 వేల విలువ ఉంటుందని, తన రెండు ఆవులు మృతి చెందడంతో రైతు కన్నీరుమున్నీరయ్యాడు. అధికారులు విచారణ జరిపి ఆదుకోవాలని ఆయన కోరారు.

అల్లూరి స్ఫూర్తితో చట్టాలు పటిష్ట అమలు కోసం పోరాటం తప్పదు

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : అల్లూరి స్ఫూర్తితో గిరిజన హక్కులు,చట్టాలు పటిష్ట అమలు కోసం మరో పోరాటం తప్పదని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు అన్నారు, అల్లూరి వర్ధంతి సందర్భంగా మండలంలోని పూదేడు,దుర్గానగర్ తది తర గ్రామాల్లో గిరిజన సంఘం ఆధ్వర్యంలో అల్లూరి వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు,అల్లూరి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు, మండలంలోని లోదొడ్డి పంచాయతీ పూదేడు గ్రామంలో జరిగిన అల్లూరి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న లోతా రామారావు మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు గిరిజనుల బానిస బ్రతుకుల విముక్తి కోసం బ్రిటిష్ సైన్యంపై అలుపెరగని పోరాటం చేసి బ్రిటిష్ సైనికులను మట్టి కరిపించి తెలుగు వాడి పౌరుష ప్రతాపాలను ప్రపంచానికి చాటి చెప్పారని,గిరిజనుల కోసం ప్రాణాలర్పించిన ఆయన ఆశయ సాధయ కోసం, గిరిజనుల హక్కులు, చట్టాలు పటిష్ట అమలు కోసం గిరిజనలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో,గిరిజన సంఘం మండల ఉపాధ్యక్షులు జర్త రాజు, మండల నాయకులు, వెలుసూరి సత్యనారాయణ,మేలిన రమేష్, పొత్తురు సత్యనారాయణ,మనుగుల రాజుబాబు, ఎల్. శ్రీను, పి.రమేష్, జె.ఉపేంద్ర,, పి. లోవరాజు, వి. గంగ, చంటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కూనవరం సర్పంచ్ కన్నుమూత

విశాలాంధ్ర - కూనవరం : కూనవరం సర్పంచ్ కట్టం రాజమ్మ(50) ఆదివారం అనారోగ్యంతో కనుమూశారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్ గా ఎన్నికైన ఈమె రెండోసారి 2021 స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరఫున సర్పంచిగా పోటీ చేసి గెలుపొందారు రాజమ్మ అకాల మరణానికి తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ప్రగాఢ సంతాపం తెలిపింది ఈ సందర్భంగా పార్టీ పార్లమెంటు నియోజకవర్గ బాధ్యులు ఎడవల్లి భాస్కరరావు మాజీ ఎంపీపీ పోడియం అప్పారావు మండల అధ్యక్షుడు బరపాటి ప్రకాష్ మాట్లాడుతూ సర్పంచ్ గా క్రియాశీలకంగా పనిచేస్తూ గ్రామంలో అన్ని వర్గాల వారికి తలలో నాలుకగా ఉండేవారని ఆమె లేని లోటు పార్టీకి తీరనిదని అన్నారు. గ్రామాలను పలువురు ప్రముఖులు ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

వ్యవసాయ రంగంలో కార్బన్ డయాక్సైడ్‌ను తగ్గించడమే ఆగ్రో ఫారెస్ట్రీ లక్ష్యం

విశాలాంధ్ర - జీకే వీధి : 2030 నాటికి వాతావరణం నుండి అగ్రో ఫారెస్ట్రీ ద్వారా 500 మిలియన్ టన్నుల కార్బన్ డైయాక్సైడ్ తగ్గించే దిశగా కృషి వరాహ కంపెనీ ప్రపంచంలోని ప్రముఖ క్లైమేట్ టెక్ కంపెనీలలో ఒకటి. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రైతులకు మద్దతు ఇవ్వడం మరియు వాతావరణ మార్పులను తగ్గించడం వరాహ లక్ష్యంగా పేర్కొన్నారు. ప్రధానంగా వారు చిన్న భూమి రైతులతో కలిసి పని చేస్తామన్నారు. మరియు వారి పొలాల నుండి కార్బన్ క్రెడిట్లను అత్యంత విశ్వసనీయమైన మరియు సాంకేతికంగా ధృవీకరించదగిన విధంగా పొందించడంలో వారికి సహాయం చేస్తామన్నారు.స్వచ్ఛమైన గాలిని అందించడానికి చెట్లు ముఖ్యమైనవని, అవి నేల కోతను అణిచివేస్తాయని, గత కొన్ని దశాబ్దాలుగా కనిపిస్తున్న విపరీతమైన ఉష్ణోగ్రత మార్పుల నుండి సహాయం చేయడానికి చెట్లు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని లోకల్ స్టేక్ హోల్డర్స్ సమావేశాలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశానికి రైతులు, రైతు సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికార, అనధికార సభ్యులు అందరూ ఆహ్వానితులే అని తెలిపారు.

విశాఖ స్టీల్ సమస్యల పరిష్కారానికి వెన్నా వినతి

విశాలాంధ్ర - గాజువాక : విశాఖ ఉక్కుకర్మాగారం ఎదుర్కొంటున్న సమస్యలను పరుష్కరించాలని జాతీయ బిఎంఎస్ అధ్యక్షులు హిరణ్ మణి పాండ్యా కు స్టీల్ బీజేపీ నాయకులు వెన్నాశ్రీరామమూర్తి వినతి పత్రం సమర్పించారు. ఎల్ 20 సదస్సుకు విశాఖ నగరానికి వచ్చిన ఆల్ ఇండియా భారతీయ మజ్దూర్ సంఘ్ అధ్యక్షులు హిరణ్ మణి పాండ్యా ను ఆయన మర్యాదపూర్వకంగా కలసి, ఆర్ఐ యన్ ఎల్‌ను సెయిల్ ఎన్ఎండిసీలతో మెర్జింగ్ చేయాలని కోరానన్నారు.అలాగే స్టీల్ ఉద్యోగులకు నూతన వేతనాలు అమలు అయ్యేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసారు.పాండ్యా స్పందించి విశాఖ స్టీల్ సమస్యలను కేంద్ర కమిటితో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తామన్నారని తెలిపారు.దేశంలోనే అది పెద్ద కార్మిక సంఘంగా ఉన్న బిఎంఎస్ ,విశాఖ ఉక్కు కర్మాగారం లో కూడా నూతన కార్మికులు చేరేలా ప్రయత్నం చేయాలని నాయకులకు సూచించారని, బిఎంఎస్ బలంగా ఉన్న ప్రాంతంలో సమస్యలు పరిష్కారం సులువుగా జరుగుతుందని విశాఖ ఉక్కు పరిరక్షణ మరియు ఉద్యోగుల వేతనాలు, పదోన్నతులు పరిష్కారం కొరకు స్టీల్ ఉద్యోగులందరూ భారతీయ మజ్దూర్ సంఘ్ వెనుక ఉండాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంవియస్ నాయుడు, ఎయిర్ పోర్టు ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ప్రహ్లాదా, ఏవి రమణారావు, రాందాసు నరేంద్ర , స్వామి, జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి జూన్ 11 వరకు వేసవి విజ్ఞాన శిబిరం



విశాలాంధ్ర - ఆనందపురం : మండలంలో స్థానిక శాఖ గ్రంథాలయంలో నేటి నుంచి విజ్ఞాన శిబిరం నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి బివిఎస్ అప్పారావు తెలిపారు ఈ శిబిరం జూన్ 11 వరకు గ్రంథాలయంలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా పుస్తక పఠనం, ఆముద్రిక కథలు పుస్తక సమీక్ష, పేపర్ క్రాఫ్ట్, మొదలగు కథలు వంటి అంశాలు ఉంటాయని, విద్యార్థులు సుదీర్ఘ వేసవి విజ్ఞాన శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆసక్తి ఉన్నవారు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు.

విశాఖకు మరో మణిహారం సీ-హారియర్ మ్యూజియం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఈ నెల 11వ తేదీన విశాఖలో జరుగు ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున పోలీస్ కమిషనర్ త్రివిక్రమ్ వర్మ, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత వర్మలతో కలిసి ముఖ్యమంత్రి పర్యటన చేయు ప్రదేశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సీఎం పర్యటన ఏర్పాట్లలో భాగంగా ఆదివారం ఉదయం సి- హారియర్ యుద్ధ విమాన మ్యూజియం, వైయస్సార్ క్రికెట్ స్టేడియం, ఆరిలోవ అపోలో ఆసుపత్రి పలు ప్రదేశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ముందుగా సి- హారియర్ మ్యూజియం పనులు అధికారులతో కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి మ్యూజియం సందర్శన సమయంలో చేయు ఏర్పాట్లపై విఎంఆర్డిఏ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీ- హారియర్ మ్యూజియం విశాఖ కు మరో మణిహారం కానుందని పేర్కొన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన యుద్ధ విమానాన్ని గోవా నుంచి తీసుకురావడం జరిగిందని, దీనిలో ఇక్కడ ముఖ్యంగా ఐదు అంశాలు ద్వారా ప్రదర్శన ఉంటుందని అన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి గారితో ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. అనంతరం వైయస్సార్ క్రికెట్ స్టేడియం వద్ద ముఖ్యమంత్రి హెలిప్యాడ్ పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ , భీమిలి ఆర్డీవో భాస్కర్ రెడ్డి ,విఎమ్ఆర్డిఏ , జీవీఎంసీ , ఆర్ అండ్ బి , పోలీస్, ఫైర్, ఏపీఈపీడీసీఎల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

మన్యం వీరుడు అల్లూరికి ఘన నివాళి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: అల్లూరి సీతారామరాజు 99వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాథన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి అని, ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో ఎస్ శ్రీనివాసమూర్తి, ఎస్డీసీ పద్మలత, సమాచార శాఖ ఆర్డీడీ వి.మణిరామ్, కలెక్టరేట్ ఏఓ ఈశ్వరరావు, తదితర అధికారులు పాల్గొన్నారు.

కొమ్మాది: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సంద ర్భంగా చంద్రంపాలెం బాపూజీ కళా మందిరం వద్ద ఉన్న అల్లూరి సీతా రామరాజు విగ్రహానికి చంద్రం పాలెం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘ నంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, వైసీపీ నాయకులు పిళ్లా సూరిబాబు, పో తిన పైడిరాజు, పిళ్లా చంద్రశేఖర్, పిళ్లా అప్పన్న, పీస రామారావు,దుర్గాశి సోంబాబు, అర్. సూరిబాబు, గ్రామస్తులు గూడేల కామేశ్వరరావు, పిళ్లా రాము పాల్గొన్నారు.

యస్.రాయవరం: మండలంలో లింగరాజుపాలెం గ్రామంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం గ్రామంలో అల్లూరి సీతారామరాజు సేవ సమితి, క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి ప్రతినిధులు కలిదండి రామకృష్ణ రాజు, అల్లూరి కృష్ణ రాజు, దండు గణపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభం: మండలంలోని పాండ్రంగి పంచాయతీలో ఆదివారం అల్లూరి సీతారామరాజు 100వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీపీ రాంబాబు హాజరై మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర సమరయోధుల్లో పోరాటం మనందరికీ ఎంతో ప్రేరణ కలిగించేదని అన్నారు. ఆయన మన మండలంలో మన పాండ్రంగి పంచాయతీలో పుట్టటం మనకు ఎంతో అదృష్టమని అన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ అమజూరి అప్పారావు, స్థానిక మాజీ సర్పంచి పల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 100వ వర్ధంతి సందర్భంగా స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత స్వాతంత్ర చరిత్రలో ఒక మహోజ్వల శక్తి, ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కోరాడ వెంకటరావు, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, మండల పరిషత్ ఉపాధ్యక్షులు మజ్జి వెంకటరావు, పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, సర్పంచులు అప్పల రాజు, లెంక రాంబాబు, కోరాడ ముసలి నాయుడు, ఎంపీడీవో అడప లవరాజు, పరిపాలన అధికారి నాగేశ్వరరావు, వీడిఓ కరుణాకరణ్, తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి: విప్లవ జ్యోతి, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతిని స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, ఎంపీపీ కోరాబు అనూష దేవి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానికంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద, అదే విధంగా పాత బస్టాండ్ కూడలిలో గల అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు పార్టీ శ్రేణులు, వాలంటీర్లతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అల్లూరి ఆశయ సాధన కు నేటితరం యువత తరలివచ్చి హక్కులు, చట్టాలను కాపాడుకునేందుకు పోరాడవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి, మండల కో ఆప్షన్ సభ్యుడు నాజర్ వల్లి, వార్డు సభ్యులు వెంకటేశ్వరమ్మ (బుజ్జి), కామాక్షి, గ్రామ వాలంటీర్ల మండల అధ్యక్షుడు పరమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఐటీఐ కార్యాలయంలో

బ్రిటీష్ పాలకుల ఆకృత్యాలకు నిరసనగా పోరాటం చేసిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి కార్యక్రమాన్ని పెంటపాడు వద్దగల ప్రభుత్వ ఐటీఐ కార్యాలయంలో ప్రిన్సిపాల్ కె.రాజారావు అధ్వర్యంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు కలసి ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అల్లూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది రాంప్రసాద్, ఆనంద్ కోడా, వెంకన్న దొర, శివ, లక్ష్మి, బుజంగరావు, సింహాచలం, లింగరాజు, అప్పలరాజు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్ కుటుంబాన్ని బూడి పరామర్శ

విశాలాంధ్ర - చీడికాడ: ఇటీవల ప్రమాదంలో మరణించిన మండలంలోని దిబ్బపాలెం గ్రామానికి చెందిన ఆర్మీజవాన్ మధుమంతి మహేష్ 25 పార్థివదేహం ఆదివారం తమగ్రామానికి చేరుకుంది పోలీస్అధికారులు గాలిలోకి కాల్పులు జరిపి ప్రభుత్వ లాంచనాలతో దహన సంస్కారం నిర్వహించారు ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మహేష్ కుటుంబసభ్యులను పరామర్శించి తమ సంతాపం తెలియజేశారు. గ్రామంలోనూ మహేష్ కుటుంబంలోనూ విషాద ఛాయలు అలుముకున్నాయి.

అమర జవాన్‌కు అంత్యక్రియలు

విశాలాంధ్ర - చోడవరం: చీడికాడ మండలం దిబ్బపాలెం గ్రామానికి చెందిన మధుమంతి మహేష్ (25) అనే యువ సైనికుడు ఈనెల 5వ తేదీన శుక్రవారం ఢిల్లీలో ట్రాఫిక్ క్లియర్ చేస్తుండగా ఊహించని విధంగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. సైనికుని పార్థివ దేహాన్ని ఆదివారం ఉదయం 11 గంటలకు చోడవరం మండలం వెంకన్నపాలెం ప్రధాన కూడలి నుంచి పెద్ద ఎత్తున యువకులు, గ్రామస్తులు, స్నేహితులు అధిక సంఖ్యలో తరలివెళ్లి స్వగ్రామమైన దిబ్బపాలెంకు భారీ ఊరేగింపుగా తీసుకువెళ్లారు. పట్టణంలో జాతీయ జెండాలతో జరిపిన సైనికుని పార్థివ దేహం ఊరేగింపు చూపరులను సైతం కంట తడి పెట్టించింది. విధి నిర్వహణలో అమరుడైన మధుమంతి మహేష్‌కు సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

పదిలో ఉత్తమ ప్రతిభ విద్యార్థికి సత్కారం

విశాలాంధ్ర - అనకాపల్లి: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో పట్టణ స్థాయిలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినిని పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ఆదివారం సత్కరించారు. కస్పావీధికి చెందిన దోసూరి లీలా మోహన్ (బుజ్జి), వరలక్ష్మి దంపతుల కుమార్తె దోసూరు హన్సిత అనకాపల్లి టౌన్ గర్ల్స్ హైస్కూల్లో చదివి 10వ తరగతి 587/600తో అనకాపల్లి టౌన్ ఫస్ట్ సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కామాక్షమ్మ ఆలయంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థినిని సత్కరించిన వారిలో అనకాపల్లి విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు కోటిపల్లి జేజీ బాబు, కోశాధికారి పొన్నాడ పెదబాబు, సెక్రెటరీ కొమ్మోజు గోవిందరాజు పాలకవర్గం ఉన్నారు. ఇలా ఉండగా హన్సిత తల్లిదండ్రులకి కూడా సన్మానం చేసి కామాక్షి అమ్మవారి చిత్రపటాన్ని ఇచ్చి అభినందనలు తెలియజేశారు.

ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర - పెందుర్తి: జీవీఎంసీ 95వ వార్డు పాపయ్య రాజుపాలెం ఏరియా ఆర్.టి.సి లే అవుట్‌లో శ్రీ ఉమా రామ లింగేశ్వర స్వామి ఆలయ సముదాయ ప్రథమ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, స్థానిక కార్పొరేటర్ ముమ్మన దేముడు పాల్గొని, స్వామివారికి విశేష పూజలు చేసారు. అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని కార్పొరేటర్ ముమ్మన దేముడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు దాడి రమణ చిట్టి, దాసరి సత్తిబాబు, పేరూరి చినబాబు, వై.యస్.ఆర్ సోషల్ మీడియా కన్వీనర్ కంచిబోయిన సంతోష్, అంగటి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

అల్లూరికి నివాళి అర్పించిన మాధవ్

విశాలాంధ్ర - మాకవరపాలెం: అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి సందర్భంగాబిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పివిఎన్.మాధవ్ ఆదివారం విశాఖపట్నం నుండి మంప వరకు ర్యాలీగా బయలుదేరి తరుణంలో మాకవరపాలెం మండల కార్యాలయం వద్ద గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు బంగారు ఎర్రినాయుడు తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షల్లో మెరుగైన ఫలితాలు

విశాలాంధ్ర - మాకవరపాలెం: పదవ తరగతి పరీక్షల్లో మాకవరపాలెం మండలంలో 61.84 శాతం ఉత్తీర్ణత సాధించగా గిదు తూరు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి సింగంపల్లి తనూజ 593 మార్కులతో మండల టాపర్‌గా నిలిచారు. మండల విద్యాశాఖాధికారి నరేష్ అందించిన వివరాల మేరకు మండలంలో ఐదు జిల్లా పరిషత్ హైస్కూల్, కేజీబీవి పాఠశాల, మోంటిస్సోరి హైస్కూల్, కృపాకమల్ హైస్కూల్ కలిపి 621 మంది పదవ తరగతి పరీక్షలు రాయగా వీరిలో 384 మంది పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. మండలంలో గిడుతూరు హైస్కూల్‌కు చెందిన సింగంపల్లి తనూజ 593 మార్కులతో మండలంలోనే టాపర్‌గా నిలిచింది. మాకవరపాలెం హైస్కూల్‌కు చెందిన మోక్షిత్ సత్యసూర్య 583 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలవగా కోడూరు హైస్కూల్‌కు చెందిన మళ్ల సుజన 573 మార్కులు సాధించింది. మాకవరపాలెం జిల్లా పరిషత్ హెచ్ఎం బి.ఎ.రామయ్య మాట్లాడుతూ హైస్కూల్ పరిధిలో 236 మంది పరీక్షలు రాయగా వీరిలో 141 మంది ఉత్తీర్ణత సాధించారని, వీరిలో సత్యసూర్య 583 మార్కులు సాధించగా ద్వితీయ స్థానంలో రుత్తల బాస్మిత 570 మార్కులు, నిఖిత 558 మార్కులు సాధించినట్లు చెప్పారు.

టీడీపీ నేతను అనిత పరామర్శ

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలో తిమ్మాపురం గ్రామంలో టిడిపి సీనియర్ నాయకుడు వంగలపూడి గోవిందును టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత పరామర్శించారు. ఇటీవల వంగలపూడి గోవిందుకు రోడ్డు ప్రమాదంలో గాయాలు కావడంతో వంగలపూడి అనిత ఇంటికి వెళ్ళి జరిగిన సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, మండల టిడిపి అధ్యక్షులు అమలకంటి అబద్ధం, కోట ఉరట్ల మండల టిడిపి అధ్యక్షుడు జానకి శ్రీను, టిడిపి సీనియర్ నాయకులు గుర్రం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

విశాలాంధ్ర - చోడవరం: సిడివిఎం కమ్యూనిటీ పేరుతో కొప్పాక రాజేష్ ఆధ్వర్యంలో యువత ఆదివారం చోడవరం ఉషోదయ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య, రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది అని నిర్వాహకులు తెలిపారు. ఉచిత సేవా కార్యక్రమాలు చేయాలనే దృక్పథంతో సంస్థను స్థాపించి మొదటిసారిగా 16 రకాల వ్యాధులకు సంబంధించిన డాక్టర్ల చేత ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. అమ్మ బ్లడ్ బ్యాంక్ వారి సౌజన్యంతో ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఏ.హేమంత్ హాజరై ప్రారంభించగా అతిథులుగా ఉషోదయ సంస్థల అధినేత రమణాజీ, ఆడమ్స్ వెంకట్రావు, చోడవరం పలు ఆసుపత్రులకు సంబంధించిన వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ శిబిరంలో 250 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ కొప్పాక రాజేష్ బ్రదర్స్, కిరణ్ కుమార్ పొట్నూరు, అనపర్తి కోటేశ్వరరావు, అమ్మ బ్లడ్ బ్యాంక్, మూర్తి, బాబ్జీ టైప్ ఇన్స్టిట్యూట్, పుల్లేటి సతీష్, గణేష్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ పుల్లేటి గణేష్ పాల్గొన్నారు.

మదర్ థెరీసా విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర - దేవరాపల్లి: దేవరాపల్లి మండలం తిమిరాం గ్రామంలో ఉన్న మదర్ థెరీసా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ఇటీవల వచ్చిన పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. 2023 సంవత్సరంలో మదర్ థెరీసా స్కూల్‌లో చదువుతున్న పోతల భాను చందర్ (590), తుంపాల బాలాజీ (580), గేదెల హర్షిత (577), ఆదారి సుధా(577) మార్కులు సాధించి మాడుగుల నియోజకవర్గంలో ఉన్న అన్ని పాఠశాల విద్యార్థులు కంటే అత్యధిక మార్కులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అప్పల నాయుడు మాట్లాడుతూ తన పాఠశాల విద్యార్థులు ఇంత ఉత్తమ ప్రతిభ కనభరిచినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు తారువ గ్రామంలో ఉన్న ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు విద్యార్థులను అభినందించి, వారిని ఘనంగా సత్కరించి, మరింత ఉన్నత చదువులు చదవాలని ఆశీర్వదించారు. దేవరాపల్లి మండలం మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

వైసీపీ పాలనపై అభియోగపత్రం నమోదు చేయండి

విశాలాంధ్ర - గాజువాక సిటీ: గాజువాక బెస్ట్ వెస్ట్రన్ రామచంద్ర హోటల్ సమావేశం మందిరంలో బిజెపి ముఖ్య నాయకుల సమావేశం నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ పోలింగ్ బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి పనిచేసే విధంగా ప్రతిబూత్ కి 11 మందితో కమిటీని వేయాలని అన్నారు. ప్రతి శక్తి కేంద్రానికి ఒక నాయకుడు నియమించి వారి ద్వారా మూడు పోలింగ్ బూత్లలో పనిచేయాలని అన్నారు .సోమవారం నుంచి మూడు రోజులపాటు ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి మే 12వ తేదీన స్థానిక పోలీస్ స్టేషన్లో ఏవిదంగా పిర్యాదు చేయాలనే దానిపై నాయకులకు సూచనలు చేసారు.కార్యక్రమంలో నరసింగరావు, గూటూరు శంకర్రావు, బాటా శ్రీను, దేనంకొండ కృష్ణంరాజు, వర్రి లలిత, సోంబాబు, జిలకర భువనేశ్వరి, కోసూరు తాతారావు, పేర్ల అప్పారావు, గరికిన పైడిరాజు, శ్రీరామమూర్తి, మహేష్, రంజిత్, వెంకట్రావు, ఆది సత్తిబాబు, లాయర్ ఈశ్వరరావు, కాశీవిశ్వనాథం, జగ్గారావు, రాహుల్, డీకే చందు, గీతా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

మోదకొండమ్మ తల్లి జాతర ప్రారంభం

విశాలాంధ్ర - హుకుంపేట: ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం శ్రీ మోదకొండమ్మ తల్లి జాతర ఉత్సవాలు మండల కేంద్రం హుకుంపేటలో ఆదివారం నుండి అత్యంత వైభవంగా ప్రారంభమైంది. అమ్మవారి ఘటాలు స్థానిక మోదకొండమ్మ తల్లి ఆలయం నుండి ఉదయం 9 గంటలకు భక్తులు ఊరేగింపుగా బయలుదేరి శతకం పట్టు వద్ద కొలువు తీర్చారు. స్థానిక ఎంపీడీవో వెంకటరావు, ఎస్ఐ బి.సతీష్, సమిడ వెంకటాపూర్ణిమతో సహ పలువురు ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని భక్తిశ్రద్ధలు చాటుకున్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు పాంగి బొంజుబాబు (అనీల్) మాట్లాడుతూ ఈ జాతర సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కొర్ర కాసులమ్మ, ఎంపీటీసీ కొమ్మరమ, వైయస్ సర్పంచ్ కూడిదాసు గోవింద్, టిడిపి మండల కార్యదర్శి సిగం సూర్యకాంతం, వర్తక సంఘం అధ్యక్షులు కోరుబిల్లి ప్రవీణ్ కుమార్, ఉత్సవ కమిటీ కార్యదర్శి దుర్గాప్రసాద్, గ్రామస్తులు లక్ష్మణ్ రామయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

విశాలాంధ్ర - చోడవరం: 24/7, 365 డేస్ ఇవి సినిమా డైలాగులు కాదు, చోడవరం పట్టణం నడి బొడ్డున పోలీస్ స్టేషన్‌కు కూత వేటు దూరంలో జరిపే విచ్చలవిడి మద్యం అమ్మకాలు. రాష్ట్రంలో అధికార వై.సి.పి. ప్రభుత్వం ఆదేశానుసారం ఏర్పాటైన జగనన్న వైన్ షాపులు ఉదయం 11 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు పనిచేస్తే రాత్రి 10 గంటల నుండి ఉదయం 11 గంటల వరకు బహిరంగంగా ప్రైవేటు మద్యం అమ్మకాలు సాగుతున్నాయని మందు ప్రియులు చెబుతున్నారు. రాత్రి 10:00 దాటితే చీడికాడ రోడ్ లో పూర్ణా థియేటర్ సమీపం లో పాన్ షాపులు, అంకుపాలెం ఆర్చి దగ్గరలో మందులు (ఫార్మసీ), పువ్వుల దుకాణాలు వద్ద విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. సమయాన్ని బట్టి రూ.50 నుండి రూ.100 వరకు అధిక ధరలతో పగలు రాత్రి తేడా లేకుండా మద్యం దొరుకుతుందని మద్యం ప్రియులు చెబుతున్నారు. ప్రభుత్వ బ్రాందీ దుకాణాల కంటె ప్రైవేటు, అనధికార మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నను పోలీసులు, ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్టు నటిస్తున్నారు అని మహిళా, ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. రోజువారీ, నెల వారి మామూళ్ళతో అధికారులను వశపరుచుకుంటున్నామని, ఎవ్వరితో ఫిర్యాదు చేసుకుంటారో చేసుకోండి అంటూ మీడియా, ప్రశ్నించే వారితో అనధికార మద్యం అమ్మకం దారులు దురుసుగా చెబుతున్న మాటలివి. ఫారెస్ట్ ఆఫీస్ దగ్గర నుండి, కొత్తూరు పెట్రోల్ బంకులు, చిన్న బజారు జంక్షన్, అంకుపాలెం రోడ్ దగ్గర్లో ఇంగ్లీష్ మందుల దుకాణాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు తెరచి అధిక ధరలతో మద్యం అమ్మకాలు జరుపుతున్నారని మహిళలు, ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి.

నిరుపయోగంగా కోడూరు ఇండస్ట్రియల్ భూములు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: మంత్రి గుడివాడ అమర్నాథ్ వైఫల్యం వల్లే కోడూరు ఇండస్ట్రియల్ భూములు నిరుపయోగంగా మారాయని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రానికి వచ్చినవి గంజాయి, డ్రగ్స్ పరిశ్రమలే మాత్రమే అని ఆరోపించారు. కోడూరు, వల్లూరు ఇండస్ట్రియల్ భూములు వెబ్సైట్ నందు కనిపించకపోతే పరిశ్రమలు ఎలా వస్తాయని ప్రశ్నించారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ శిలాఫలకాలు వేయడం తప్పా చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. నారా చంద్రబాబు నాయుడు తీసుకువచ్చిన పరిశ్రమలకే వీళ్ళు మరలా శంకుస్థాపనలు చేస్తూ డప్పు కొట్టుకుంటున్నారని ఆరోపించారు. గ్లోబల్ ఇన్వెస్టింగ్ సమ్మిట్ ద్వారా ఇప్పటి వరకు ఎన్ని ఉద్యోగాలు కల్పించారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల శాఖ మంత్రిగా గుడివాడ అమర్నాథ్ తెచ్చినవి న్యూడిల్స్, పానిపూరి పరిశ్రమలే తీసుకువచ్చారని ఎద్దేవా చేశారు. సైకో ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని పారిశ్రామిక వేత్తలు ఎవరు నమ్మడం లేదని, అందుకే పరిశ్రమలు రావడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పార్టీ రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర, అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు జోగి నాయుడు, అర్బన్ జిల్లా కార్యదర్శి పోలారపూ త్రినాథ్, ఆళ్ళ రామచంద్రారావు, చదరం శివ అప్పారావు, పండురీ కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

జీడిపిక్కల రైతులను దోచేస్తున్న దళారులు

విశాలాంధ్ర - రంపచోడవరం: అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రంపచోడవరం కేంద్రంగా జీడిపిక్కలు రైతులను దళారులు నిలువునా దోచుకుంటున్నారని ఆదివాసి హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బాంఢ్ల వరప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. వందిరి మామిడి జంక్షన్ వద్ద దళారుల ఆధ్వర్యంలో సంవత్సరాల పాటుగా జీడి మామిడి పిక్కల వ్యాపారం మూడు పూలు ఆరు పిక్కలుగా కొనసాగుతుందని, దళారులు ఆడిందే ఆట పాడిందే పాట అనే చందంగా రైతులనే టార్గెట్ చేసుకొని రోజురోజుకు రేటు తగ్గించి పూటకో మాట చెబుతూ రైతులు తీసుకువచ్చిన జీడిమాడి పిక్కలను తక్కువ ధరలకు కొని సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. కేజీ 50 రూపాయలు చేసి కొంటూ... 10 కేజీలకు తరుగు కేజీ రెండు కేజీలు తీసుకుంటూ రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. దళారుల దోపిడిని అరికట్టి ఐటీడీఏ ద్వారా జీడిపిక్కలను సేకరించాలని ఆదివాసీ హక్కుల వేదిక, ప్రాజెక్టు అధికారికి, జిల్లా కలెక్టర్ కు చర్యలు తీసుకోవాలని కోరారు.

పక్కి దివాకర్ మృతికి సంతాపం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: ప్రజా సేవ నాయకులను కోల్పోవటం బాధాకరమని జాతీయ ఇం టక్ కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు పక్కి దివాకర్ సంతాపసభ ఆదివారం కూర్మన్నపాలెం శిష్టకరణాలు అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిష్టకరణాలకు అండగా ఉండే దివాకర్ మృతి తీరని లోటని, ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో కూర్మన్నపాలెం శిష్టకర ణాల అసోసియేషన్ కార్యదర్శి డి.సత్యారావు, అధ్యక్షుడు పీఎస్ వీఎన్. గోపాల్, ప్రతినిధులు ఉర్దం ప్రసాద్, ఐగ్గం శ్రీనివాసపట్నాయక్, డబ్బీరు గురునాధరావు, బాసంగి తిరుపతిరావు, కంటిమహంతి చంద్రమోహన్, ఎస్.వెంకటలక్ష్మి, ఎం పీ.సాయికృష్ణ, బలివాడ బుచ్చిబాబు, కృష్ణారావు పట్నాయక్, బీవీ ఎం.కృష్ణ, ఎం పి.లలితకుమారి, శివరామశేఖర్, గర్భం నాగేశ్వరరావు, చిట్టితల్లి, పి.భాను, పిని ర్మల, డికళ్యాణి పాల్గొన్నారు.

8 నుండి సమ్మర్ క్యాంప్

విశాలాంధ్ర - చీడికాడ: మండల కేంద్రంలోని గ్రంథాలయంలో సోమవారం నుండి వచ్చే నెల 11 వరకు జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నామని గ్రంథాలయాధికారిని ఏం యస్ యల్ జోగేశ్వరి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. గ్రామపెద్దలు యువత విద్యార్థిని విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొని ఈ క్యాంపును జయప్రదం చేయాలని కోరారు.

నేటి నుంచి లోతుగెడ్డ జంక్షన్ తీర్థం

విశాలాంధ్ర - చింతపల్లి: ఈనెల 8 నుండి లోతుగెడ్డ జంక్షన్ తీర్థ మహోత్సవం ప్రారంభం కానుంది. ఈనెల 8 నుంచి 10వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహించనున్న లోతుగెడ్డ జంక్షన్ గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ ఈశ్వరమ్మ అమ్మవారి జాతరకు ఉత్సవ కమిటీ సభ్యులు నిర్ణయించారు. మండలంలోని చుట్టుపక్కల భక్తులు యావన్మంది తరలివచ్చి జాతర మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.

మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 40వ వార్డు పరిధి పశువుల హాస్పిటల్ పక్కన జీవీఎంసీ నిర్వహిస్తున్నటువంటి చలివేంద్రం వద్ద ప్రియతమ నేత, విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, ఏపీ ఎం ఎస్ ఎం ఈ డ సి చైర్మన్ మరియు విశాఖ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ సహకారంతో ఆదివారం వార్డు కార్పొరేటర్గుండపు నాగేశ్వరరావు చేతుల మీదిగా మజ్జిగ పంపిణీ చేశారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర - చింతపల్లి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పెద బరడ పంచాయతీ మడిగుంట గ్రామ సమీప రిసార్ట్స్ వద్ద ఆదివారం ఘన ంగా నిర్వహించుకున్నారు. 2003-2004 ఏడాదిలో ఆ పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులు " గెట్ టుగెదర్ " పేరిట ఏర్పాటు చేసుకున్న ఆత్మీయ సమ్మేళనానికి వివిధ రంగాలలో ఎక్కడెక్కడో స్థిర పడిన విద్యార్థులంతా సమాచార (ఫోన్) వ్యవస్థ ద్వారా సమీకృతులై ఒక్క చోట చేరి విద్యార్థి దశలో జ్ఞాపకాలను, మధురానుభూతులను నెమరు వేసుకున్నారు. అనంతరం వారు విద్యను అభ్యసించిన స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల వద్ద తోటి స్నేహితులతో కలసి గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో 2003-2004 ఏడాదిలో పదవ తరగతి చదివిన విద్యార్థులంతా మహిళలు, పురుషులు వేరువేరుగా వేరూప దుస్తులు ధరించడం చూపరులను విశేషంగా ఆకర్షించింది.

మండు వేసవిలో ఎడతెరిపి లేని వాన

విశాలాంధ్ర - చింతపల్లి: మండు వేసవిలో ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నాయి. మునుపెన్నడూ లేని విధంగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకుని కాలాలకు భిన్నంగా పరిస్థితులు మారుతున్నాయి. ప్రతి ఏటా " మే "మాసంలో మండే ఎండలతో, ఉక్క పోతలతో ఊపిరి ఆడని పరిస్థితులలో ఉండవలసిన వాతావరణం ఈ ఏడాది అందుకు భిన్నంగా ఎడతెరిపిలేని ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలతో ప్రతిరోజు అకాల వర్షాలతో, జోరు వానాలతో మన్య ప్రాంతాన్ని ముంచెత్తుతుంది.